తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
28 సెప్టెంబర్ 2025



# ముంచెత్తిన మూసీ

## నగరం జలమయం

### 30 ఏళ్లలో ఎన్నడూ లేని వరద పోటు

- పురానాపూల్ వద్ద 13 అడుగుల ఎత్తున ప్రవాహం
- ఎంజీబీఎస్‌లో వరద.. బస్టాండ్ మూత
- చాదర్‌ఘాట్, ముసారాంబాగ్‌లో రాకపోకలకు అంతరాయం
- పరివాహక ప్రాంతాల్లో హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు
- రంగనాథ్ పర్యటన.. పునరావాస కేంద్రాల ఏర్పాటు
- ప్రజలకు అప్రమత్తం హెచ్చరిక

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (జనం సాక్షి) :** హైదరాబాద్‌లో భారీ వర్షాలతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తూ నగరాన్ని జలమయం చేసింది. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ గేట్లను ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల ఎత్తున వరద ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. గత 30 ఏళ్లలో ఇంత తీవ్రమైన వరద రాకపోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలు, మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీలు వరద నీటితో మునిగిపోయాయి. పురానాపూల్ సమీపంలోని శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకోగా, వారు ఆర్తనాదాలు చేస్తున్నారు. హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించి, రక్షణ చర్యలు చేపడుతున్నారు. మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్)కు వెళ్లే రెండు వంతెనలపై వరద నీరు ప్రవహించడంతో బస్టాండ్‌ను తాత్కాలికంగా మూసివేశారు. ప్లాట్‌ఫామ్‌లు

➢లోపలి పేజీలో



## ఎంజిబిఎస్ నుంచి బస్సుల నిలిపివేత

- ఉప్పల్, జెబిఎస్, ఆరాంఘర నుంచి సర్వీసులు
- ఎక్స్ వేదికగా ఎండి సజ్జన్నార్ వెల్లడి



5

## మల్కాజిగిరిలో రైల్వే సమస్యల పరిష్కారమే లక్ష్యం

- రైల్వే ఆర్యుబి,ఆర్ఓబి లకు కేంద్ర నిధులు
- వచ్చే ఫిబ్రవరిలో రైల్వే మంత్రితో శంకుస్థాపనలు
- ఎంపీగా 15 నెలల పనితీరుపై వివరణ
- ఈటల రాజేందర్



5

## నాణ్యమైన జుట్టు, చర్మ సంరక్షణ సేవలు అందించాలి

- డిప్యూటీ మేయర్ షేక్ సజీల
- అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ ప్రారంభం




5

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల హర్షం

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బొంరాస్ పేట, సెప్టెంబర్ 27 (జనంసాక్షి): స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేష న్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ జీవో జారీ చేయడం పట్ల బొంరాస్ పేట మండల కేంద్రంలోని భూలక్ష్మమ్మ చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షుడు జయకృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున్,మల్లేష్,నరసింహ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు
- ఎస్ఐ శైలజ



కోట్ పల్లి సెప్టెంబర్ 27 (జనంసాక్షి): వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోట్ పల్లి ఎస్ఐ శైలజ సూచిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... మరో రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతుందని పేర్కొన్నా రు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలను వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాల న్నారు. అత్యవసరమైతే తప్ప బయటకి రా వద్దని సూచించారు. అదేవిధంగా పాత, శిథిలావస్థకు చేరిన ఇళ్లు, గుడిసెల్లో నివాసముంటున్న ప్రజలు వర్షాల పట్ల నదులు, కుంటలు, చెరువుల్లో భారీగా నీరు చేరుతుండటంతో పెద్దలు తమ పిల్లలను అటువైపుగా వెళ్లనివ్వకుండా చూడాలని సూచించారు. పాత మిద్దెలు, గోడల పక్కన ఎవరూ నిల్చోకూడదని తెలిపారు. తడిసిన స్తంభాలను, విద్యుత్ మీటర్లను ముట్టుకోవద్దని, స్విచ్ బోర్డులను తాకవద్దని తెలిపారు. పొడిగా ఉన్న చిన్న కర్ర లేదా ప్లాస్టిక్ వస్తువులతో స్విచ్చులు వేయాలని సూచిం చారు. చిన్న పిల్లలను కరెంటు సరఫరా అయ్యే వస్తువుల వద్దకు పోనివ్వకు ండా చూసుకో వాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం, సంఘటన జరిగితే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే దుస్తులు అందజేత



రాజేంద్రనగర్, సెప్టెంబర్(జనంసాక్షి): మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ జీహెచ్ఎంసి పారిశు ద్ధకార్మికులకు, వాటర్ వర్క్స్ కార్మికులకు దసరా పండుగ సందర్భముగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా నూతన దుస్తులను అందజేశారు. ఈ కార్య క్రమము లో డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ, ప్రేమ్ గౌడ్, జీవన్ గౌడ్, హనుమంత్ సాగర్, కాళిదాస్, సోమ సందీప్, పల్లపు జగన్, లక్మారెడ్డి మల్లేష్ తదితరులు పాలొగున్నారు.

## పూజలందుకుంటున్న దుర్గామాత

మొయినాబాద్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి): మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని దేవాలయాల్లో, వాడవాడల్లో వెలిసిన దుర్గామాత భక్తులచే పూజలందుకుంటున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6రోజు గజ లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి శుక్రవారం నాడు రాత్రి దర్శనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవళి గోపికృష్ణ రెడ్డి, నరసింహ చారి.సామ జగన్ రెడ్డి దంపతులు శ్రీకాంత్ రెడ్డి చిరంజీవి గౌడ్ పాత్రికుడు రవి తదితరుల పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైతేనే బయటికి రావాలి

- సమస్యలుంటే ప్రభుత్వ అధికారులను సంప్రదించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూరు సెప్టెంబర్ 27(జనంసాక్షి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీ డన ప్రభావంతో వికారాబాద్ జిల్లా రెడ్ అలెర్ట్ గా ప్రకటించడం జరిగిందని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైతేనే బయటికి రావాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.గత అర్ధరాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కాగ్న నది వరద ఉధృతి పెరిగి జిల్లాలోని పలు ప్రాంతాలలో వరద నీటిలో మునిగాయి. ఈ మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో కలిసి వరద ప్రవాహ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాండూ ర్ నియోజకవర్గంలోని కోకట్ కాగ్న నది, వీర్ శెట్టి పల్లి, గోనూరు , వరద ప్రాంతాలను కాగ్న నది బ్రిడ్జిలను ప్రభుత్వ అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వరద ఉధృతి కారణంగా కాగ్న నది పరిహార ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సమస్యలుంటే ప్రభుత్వ అధికారులను సంప్రదించాలని తెలిపారు. వర్షాలు మూగిసే వరకు ప్రయాణాలను కూడా రద్దు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి,రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ సిబ్బంది అన్నారు.

# బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ జాప్యంపై నిరసనలు




నిజాంపేట్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి లో కొనసాగుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు నత్త నడకన కొనసాగుతుండడంతో ఓవైపు ప్రజలు ఈ రోడ్డులో రావాలంటే ట్రాఫిక్ తో పాటు యూటర్న్ లు ఎలా దూరంగా ఉండడంతో నిత్యం వాహనాదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని శనివారం మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యం లో బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని మరియు నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ హరితవనం కాలనీ కమాన్ పెద్ద ఎత్తున కటౌట్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణ జాప్యంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి వివిధ శాఖల మధ్య సమన్వయం కొరకు ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఇప్పటికే చాలాకాలంగా నత్త నడక నడుస్తున్న ఫ్లైఓవర్ పూర్తి చేయడానికి నిర్దీత గడువు లోగా పూర్తిచేసే విధంగా డెడ్ లైన్ విధించాలని,ఫ్లైఓవర్ ఉపరితలం పై నిర్మాణాలను పూర్తి చేయడానికి ముందే ఫ్లైఓవర్ కి రెండు పక్కల సర్వీస్ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని. ఫ్లైఓవర్ కి ఇరువక్కల యూటర్న్లను క్రాస్ రోడ్డుకు దగ్గరలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అలసత్వం ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమించుతామని హెచ్చరించారు. ఓ వైపు నిరంతరం వర్షం కొనసాగిస్తుండగా వర్షంలో కూడా ఇంత భారీ ఎత్తున ప్రజలు పాల్గొనడం చూస్తుంటే ప్రజలు ఎంత విసిగిపోయారో అర్థం అవుతుందని. ప్రజల ఓర్పుని సహనాన్ని చేతకానితనంగా భావించొద్దని ప్రజా నిధులు, అధికారులు జాప్యం కు గల కారణాలు వివిధ శాఖల సమన్వయం లేఖ పోవడం వల్ల జరుగుతుందా విచారించి ఇప్పటికైనా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ విజయలక్ష్మి సుబ్బారావు. బిజెపి నాయకులు సుబ్బారావు, దాసి నాగరాజు రచ్చ చక్రధర్, కొండమ నాయుడు , వివిధ కాలనీల్లో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## భారీ వర్షం... జనజీవనం అస్తవ్యస్థం

- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు
- పంట పొలాలు జలమయమై రైతులకు తీవ్ర నష్టం
- ప్రజలు పురాతన భవనాల నుండి ప్రభుత్వ కార్యాలయలో ఉండేందుకు ఏర్పాటు చేయాలి.. అధికారుల సూచన...
- రోడ్లపై అనేక చోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు.





మొయినాబాద్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి): అల్పపీడన ప్రభావంతో మొయినాబాద్, మున్సిపాలిటీ, మండల కేంద్రంలో సాయంత్రం నుంచి ఏడతేరపి లేకుండా కురుస్తున్నభారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు అలుగు దుంకుతున్నాయి. కురుస్తున్న కుండపోత వర్షాలకు జనం అతలకుతలం అవుతున్నారు. పంట పొలాలలో భారీగా నీరు చేరి పంటలు దెబ్బ తినడంతో చేతికందిన పంట నీటిపాలవడంతో రైతులు తీవ్ర ఆందోళన కు గురి అవుతున్నారు. రోడ్లు రహదారులన్నీ జలమయమయ్యాయి.అక్కడక్కడా చెట్లు నెల కోరిగాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నాయి.ఎగువ ప్రాంతాల్లో నుండి వర్షపు నీరు చేరడంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తు నిండు కుండలను తలపిస్తున్నాయి.దీంతో అప్రమత్తమైన రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రజలు పురాతన భవనాలలో నివాసముంటున్న ప్రజలు, సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఉండేందుకు నివాసం కల్పించాలని అధికారులకు సూచించారు, వాగులు దాటకుండా చర్యలు తీసుకుం టున్నా రు.రైతులు ఇనుప స్తంభాలు, విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, ప్రజలు భారీ వర్షంతో ఇళ్లకే పరిమితమయ్యారు.మూగజీవాలను అనువైన ప్రదేశాల ను తరలించాలని రైతులకు సూచించినట్లు తెలిపారు. అత్యవసరమైతే తప్పా ప్రజలు ఎవరు కూడా బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు.

# బీసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం ఘనత కాంగ్రెస్ పార్టీది. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా , సెప్టెంబర్ 27 (జనంసాక్షి ) :** తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం అని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతి అన్నారు. 2023 తెలంగాణ ఎన్నికల సమయంలో కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని హామీని నిలబెట్టుకుని అన్నారు. తెలంగాణ లో బిసి కుల గణన తెలంగాణలో ప్రభుత్వం బీసీల జనాభాను లెక్కించడానికి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ ,కుల సర్వే ఇంటింటి కుటుంబ సర్వే నవంబర్ 2024 లో చేపట్టింది. విద్య ఉపాధి రాజకీయ రంగాల అవకాశాలలో సమాన భాగం ఉండాలంటే జనాభాకు తగినట్లుగా రిజర్వేషన్లు ఉండటం ఒకటే మార్గం. ఎవరి వాటా వారికీ లభిస్తే సామాజిక అశాంతి తగ్గి శాంతి పద్ధతులు మెరుగవుతాయి అందులో భాగంగా తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రత్యేక జీవో విడుదల చేసింది.. ఈ ద్వారా బీసీలకు తమ జనాభాకు తగినట్టుగా అవకాశాలు రావడం జరుగుతుంది. మన దేశంలో రిజర్వేషన్లు కల్పించినప్పటి నుండి ఇప్పటివరకు బీసీలకు తగిన న్యాయం జరగ లేదు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గతంతో పోలిస్తే బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికలలో ఆ జనాభకు తగినట్టుగా అవకాశాలు రావడం శుభ సూచనమని హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకోవడం సంతోషంగా ఉంది




**శంకర్ పల్లి సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** సేఫ్ సెక్యూర్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ కు దక్కడం సంతోషంగా ఉందని ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ వద్దగల ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ కు సురక్షిత్ హైదరాబాద్ అవార్డ్స్ 20, 25 దక్కింది. ఈ అవార్డును నగరంలోని గచ్చిబౌలిలో గల అన్వయ కన్వెన్షన్‌లో అందుకున్నారు.ఈ అవార్డు సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ గజా రావు భూపాల్ చేతుల మీదుగా అందు కున్నారు.ఈ సందర్భంగా ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కల్నల్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు తమ పాఠశాల ద్వారా కృషి చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.

## సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన పల్లా వెంక రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రంగారెడ్డి జిల్లా పరిధి లోని అబ్దుల్లాపూర్మెట్, హయత్ నగర్, బాలాపూర్, ఇబ్రహీంపట్నం మండల నాయకులు పంజాబ్ రాష్ట్రం చండీగఢ్ లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహా సభల్లో జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ పల్లా వెంక రెడ్డి ని బి.ఎన్.రెడ్డి నగర్ లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, రావి నారాయణరెడ్డి భూ పోరాట పేస్ 3 అధ్యక్షులు ఆందోజు రవీంద్ర చారి, భూ పోరాట ప్రధాన కార్యదర్శి ముత్యాల యాధి రెడ్డి, సిపిఐ పార్టీ ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కావలి నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశవర్ధన్ రెడ్డి, మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, హయత్ నగర్ మండల కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి, బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్, మండల సహాయ కార్యదర్శులు, కేతరాజు నరసింహ, మగ్రి శోభన్, కర్ణె సుజాత, అరుణ్, గోల్కొండ నాగరాజు, సరిత, సురేందర్, ఏషాల నరసింహ, అమ్మనగంటి వెంకన్న, రైతు సంఘం కొంతం మాధవరెడ్డి, నారాయణరెడ్డి, నీలమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో ఆర్వీఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




**శామీర్ పేట్ (జనంసాక్షి):** ఆర్.వి యం హాస్పిటల్ సహకారంతో అలియా బాద్ మునిసిపాలిటీ ఆవరణలో అంగరంగ వైభవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహించే బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 6 గ్రామాల మహిళలు అలియబాద్ మునిసిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. చక్కనైన బతుకమ్మ పేర్చిన వారికి నగదు బహుమతి ప్రొత్సహం పిలుపు మేరకు 6 గ్రామాల,మహిళ సంఘాలు , ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, యువతులు , మహిళలు , పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు బతుకమ్మ ఆటపాటలతో నిర్వహిచడం జరిగింది.మొదటి బహుమతి మజీద్ పూర్ 5000 రూపాయలు,రెండవ బహుమతిగా మురహరి పల్లి 3000 రూపాయలు, మూడవ బహుమతి అలియ బాద్ 2000 రూపాయలు,నాల్గోవ బహుమతిగా యడారం 1000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి.యం మేనేజర్ సామాజిక వేత్త మంచినీళ్ళ లక్ష్మణ్, గ్రామ పెద్దలు రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి శ్రీకర్ రెడ్డి , కాంగ్రెస్ గ్రామ ప్రెసిడెంట్ తమాటం యాదగిరి , కమటం కృష్ణ రెడ్డి , జమాల్ పూర్ బన్సీలాల్ ,ఇంది రమ్మ కమిటీ మెంబర్ ముద్దం వీరారెడ్డి అలియా బాద్ మునిసిపల్ ఇబ్బంది అనీల్ రెడ్డి , సర్వోతం రెడ్డి , కల్పన, సోని , మాధవి తదితరులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు ఈ నగదు బహుమతి ప్రోత్సాహంతో మాకు సంతోషంగా ఉంది అని మహిళా సోదరి మణులు ఆర్ వి యం హాస్పిటల్ ను యాజ మాన్యాన్ని అభినందించారు ప్రతి ఏటా ఇలా నిర్వహించాలని కోరారు.


## హబ్సిగూడ,రామాంతపూర్ డివిజన్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హబ్సిగూడ డివిజన్ మధుర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామంతాపూర్ సత్యనగర్ కాలనీ ఆనంద్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన మండపం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని , ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి తాళం

- భారీ వర్షాలకు ఎవరికైనా అనారోగ్య సమస్యలు వస్తే...



**కోట్ పల్లి సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఒకవైపు రోడ్లన్నీ కొట్టుకుపోగా.. పంట పొలాలన్నీ పూర్తిగా నష్టపోయి నా విషయం విధితమే. రెండు రోజులుగా కురుస్తున్న వర్షపు వడగాలులు చల్లటి వాతావరణానికి జనాలకు ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాల్సి వస్తుంది. కోటపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఉదయం నుంచి మూసి వేయబడి ఉండడంతో ప్రజలు ఆగ్రహిం చుకుంటున్నారు. ఇటువంటి సందర్భంలో సేవలు చేయాల్సిన ప్రభుత్వ వైద్య బృందం ప్రభుత్వ ఆసుపత్రికి తాళం వేసి ఉండటం ఏమిటాని ప్రభుత్వ ఆసుపత్రి బృందంపై కోటపల్లి మండల ప్రజలు మండిపడుతున్నారు. కనీసం ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే వికారాబాద్ తాండూర్ వెళ్లాలన్న రోడ్ల సౌకర్యం బాగాలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా స్పందించి ఇలాంటి వాతావరణం ఉన్నప్పుడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

- భారీ వర్షానికి పంటలన్ని పాడు




**కోట్ పల్లి సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, కురిసిన భారీ వర్షంనికి పలుమార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కోటపల్లి మండల కేంద్రానికి ప్రతిని త్యం వికారాబాద్‌కు వెళ్లేందుకు రోడ్డు మార్గం పూర్తిగా స్తంభిం చుకోవడంతో వ్యాపారస్తులకు, చాలామంది ఉద్యోగస్తులకు అంతరాయ ం ఏర్పడింది. సమీపంలోని కోట్ పల్లి వాగుపై ఉన్న వంతెన పైనుంచి నీళ్లు ప్రవహిస్తుండడంతో ఆ మార్గంలోని ఐదు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కోటపల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల లో రైతులకు సంబంధించిన పంట పొలాలలో వరదనీరు ప్రవహించడంతో పంటలన్నీ నీటి పాలు అయ్యి రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు. కోటపల్లి గ్రామం నుండి కనీసం దారూర్ మీదుగా వెళ్లాలన్న నాగ సంబంధర్ వాగు వద్ద రెండు రోజులుగా అలుగు భారీ ఎత్తున ప్రవహిస్తోంది దీంతో అటు దారూర్ నుండి ఇటు నాగసముందర్ వరకు రాకపోకలు స్తంభించాయి. కోటపల్లి గ్రామానికి వికారాబాద్ నుండి వచ్చే లోకల్ బస్సుతోపాటు ఇతరత్రా బస్సులన్నీ భారీ వర్షానికి రోడ్లన్నీ గుంతలమయం అయ్యి నేటితో కాలువలుగా మారడంతో బస్సులన్నీ రద్దు చేయబడ్డాయి. దీంతో ప్రయాణికులకుదీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురి అయ్యారు చాలా ఇబ్బందులకు గురి అయ్యారు.

## వర్షాలతో కొట్టుకుపోయిన కల్వర్టు రోడ్డు తాత్కాలిక మర్మతులు పనులు

**కొడంగల్ ,సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అన్నారం – నాగారం రోడ్డు కల్వర్ట్ తెగిపోయింది.ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది గ్రామ ప్రజలు అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్థానిక కొడంగల్ తహసిల్దార్ దీపక్ సామ్ సాన్ ,ఎఈ రవి కిరణ్, రెవెన్యూ సిబ్బందితో కలిసి శుక్రవారం కల్వర్ట్ సందర్శించారు.తహసిల్దార్ ప్రయాణి కులకు రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ఉద్దేశంతో అధికారు లతో మాట్లడి శనివారం కల్వర్ట్ రోడ్డుకు తాత్కాలిక మర్మతులు పనులు ఎఈ రవి కిరణ్ చేయించారు.కల్వర్టు దగ్గర వెళ్ళి తహసిల్దార్ పనులు పరిశీలించారు.



# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

• బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి



**మర్పల్లి సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** మండలంలో కురిసిన భారీ వర్షాలకు పంట పాడైన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రామంలో పంట పొలాలను ఆయన పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి, వారికి జరిగిన నష్టాన్ని, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని అన్నారు. వర్షానికి రోడ్లన్నీ దెబ్బతిన్నాయని దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సెక్రటరీ ఎర్రొల్ల లక్ష్మయ్య, జిల్లా మిడియ కన్వీనర్ టి. మోహన్ రెడ్డీ, జిల్లా బిజెపి జెడ్పిటిసి మండల ఇన్చార్జి, యాదవ రెడ్డి, బలరాం గౌడ్, జంగం జైపాల్, జి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయం : సీతా ఆంజనేయులు



**కాప్రా , సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధనకు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని భావన ఋషి కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు సీతా ఆంజనేయులు పేర్కొన్నారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి సందర్భంగా బావనాఋషి కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆవరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు శ్రీ సీతా ఆంజనేయులు, ఉపాధ్యక్షులు సుదేష్, కార్యదర్శి పున్న రమేష్ , అవారు రామకృష్ణ ,వి. సుదర్శన్ కర్ణాటక నాగభూషణం గుర్రం విశ్వేశ్వర్ యాదగిరి, శివలీల, మల్లేశ్వరి, సభ్యులు శ్రీనివాస్ చక్రపాణి , పద్మశాలి టౌన్ షిప్ నివాసులు హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీతాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు బాపూజీ చేసిన పోరాట స్ఫూర్తి సదా చిరస్మరణీయం అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతగానో కృషి చేశారన్నారు.

# మద్యం దుకాణాలకు టెండర్ల ఆహ్వానం

• ఎక్సైజ్ ఇంచార్జ్ సి ఐ ఆదిశేషిరెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 27(జనంసాక్షి):** తెలం గాణలో కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఎక్సైజ్ ఇంచార్జ్ సిఐ ఆదిశేషిరెడ్డి తెలిపారు. శనివారం ఓ ప్రకట నలో వేల్లడించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇంచార్జ్ సిఐ ఆదిశేషిరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబ ర్ 26 వా తేదీ నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ జరుగుతుంద న్నారు.అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయింపు సంబంధిత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉంటుం దన్నారు.కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుండి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితి ఉంటుం దని వివరించారు. ఇందులో భాగంగా తాండూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల 18 మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు .కావున ఆసక్తి గలవారు మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేయవలసిందిగా కోరారు. ఈ 18 మద్యం దుకాణాలలో 5 ఎస్ సి(తాండూర్ టౌన్ 3, కోట్పల్లి1 మరియు మల్కాపూ ర్1), 2 గౌడ సామాజిక వర్గాలకు మిగతా 11 మద్యం దుకాణాలు ఓపెన్ క్యాటగిరిలుగా నిర్ణయించడం జరిగింది. ఆసక్తిగల అభ్యర్థులు జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయం వికారాబాద్ లేదా హైదరాబాద్ నాంపల్లి ఎక్సైజ్ హెడ్ ఆఫీస్‌లో దరఖాస్తు చేయవలసిందిగా కోరారు. టెండర్ ఫీజు రూ.3 లక్షలుగా నిర్ణయించారు.

# బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

• ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు



**హయత్ నగర్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 వర్ధంతి సందర్భంగా శనివారం ఎల్బీనగర్ లో బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత ఆధ్వర్యం లో కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం తెలంగాణ సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. తెలంగాణలో సామాజిక తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో ఆయన పోరాటం దీరోదాత్రమైనదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వము కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం బీసీలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వారు చెతెలిపారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ నేటి బడుగులు అభివృద్ధి దిశగా పయనించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి. చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్ మాట్లాడుతూ ఆరోజు బీసీల కోసం బాపూజీ రాజీలేని పోరాటం చేశాడని అన్నారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీలు తమ వాటా, అభివృద్ధి, ఆత్మ గౌరవం కోసం ఉద్యమించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో విశారదన్ మహరాజ్, బీసీ కులాల సమన్వయ వేదిక నాయకులు పెద్ది జగదీష్, వేముల రాము, తడక యాదగిరి, పులగం రాములు, ఎర్ర మాద వెంకన్న, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కార్యవర్గ సభ్యులు చామకూర రాజు, కెవి గౌడ్, దుర్గయ్య గౌడ్ ఉపేంద్ర యాదవ్, లింగేష్ యాదవ్, కొండల్ గౌడ్, గోరా శ్యాంసుందర్, ఎంఎస్ గౌడ్, విజయ్ కుమార్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా ఉండండి సమస్య లపై పోరాడండి

• టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**హయత్ నగర్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా జర్నలిస్టుల సమస్య లపై పోరాడాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మూడవ మహా సభల సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సానెం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి గడ్డం సత్యనారాయణ గౌడ్‌లు శనివారం ఎల్బీనగర్ లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీలలో కొత్తగా ఎన్నికైన సభ్యులు యూనియన్ నియమ, నిబంధనలకు లోబడి పని చేయాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యల పై దృష్టి సారించి, ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని వారు సూచించారు. వృత్తిలో నైపుణ్యతను, పనిలో పట్టుదలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కర్తవ్యాలను నెరవేర్చి సంఘం ప్రతిష్టలను పెంచాలని ఆయన కోరారు. జిల్లా కమిటీలో ఎన్నికైన ఎల్బీ నగర్ నాయకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎల్బీనగర్ టి డబ్ల్యూ జె ఎఫ్ కోశాధికారి పర్వతాలు, సలహాదారు ఎస్. కిరణ్, ఎం. అశోక్, గిలకత్తుల శ్రీనివాస్ గౌడ్, యాకన్న, వెంకట్, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**నిజాంపేట్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మునిసిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో ప్రతి ఏటా మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ తో పాటు,రెవెన్యూ ఆఫీసర్ వి నాగేష్ బాబు. మేనేజర్ బి.లక్ష్మయ్య హాజరు కాగా, దుండిగల్ మున్సిపల్ మహిళ అధికారులు, సిబ్బంది తెలం గాణ బతుకమ్మ వేడుకల సంబరాలను ఎంతో కోలాహలంగా ఆడుతూ పాడారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు ప్రతీక. పూలతో సాగే ఈ పండుగ సాంప్రదాయ విలువలు, మహిళల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తుందని. ఇలాంటి సాంప్రదాయ పండుగలను ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్త వేయ వద్దన్నందుకు సిబ్బందిపై దాడి

• ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మున్సిపల్ సిబ్బందిని పరామర్శిస్తున్న కమిషనర్

• దాడికి పాల్పడిన షాపు యజమాని పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అధికారులు



**నిజాంపేట్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలో పారిశుద్ధ్య కార్మికులు శనివారం తమ రోజువారి విధి నిర్వహణ చేస్తుండగా చాయ్ కేఫ్ వద్ద రోడ్డుపై చెత్త పేరుకుపోవడంతో కేఫ్ యజమాని తో రోడ్డుపై చెత్త వేయవద్దని మున్సిపల్ సూపర్వైజర్, సిబ్బంది తెలుపగా సదరు కేఫ్ యజమాని శ్యామ్ కోపోద్రోక్తుడై బహదూర్ పల్లి సూపర్వైజర్ దుద్దు సురేందర్, దుద్దు బాలమణి, కొమ్ము వెంకటమ్మ లపై దాడి చేయడం జరిగింది గాయపడిన ముగ్గురిని ఆసుపత్రికి తరలించి చికిత్స కొనసాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు. కేవలం రోడ్డుపై చెత్త వేయవద్దన్నందుకు సిబ్బందిపై దాడికి పాల్పడిన శ్యామ్ పై చర్యలు తీసుకోవాలని దుండిగల్ పోలీస్ స్టేషన్లో అధికారులు ఫిర్యాదు చేశారు.

# చర్లపల్లిలో ప్రభుత్వ భూములు కాపాడాలని మంత్రికి వినతి

• సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి



**కాప్రా, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** చర్లపల్లి లో ప్రభుత్వ భూముల, నాలా కబ్జాలు కాకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర యంగ్ లీడర్స్ ఉపాధ్యక్షులు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్, కడియా నందకిషోర్ శనివారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ చర్లపల్లిలో కోట్ల రూపాయ లు ఖరీదు చేసే ప్రభుత్వ భూమిపై కబ్జా దారుల కన్నుపడి, అక్రమ కట్టడాల చేప డుతున్న, కాప్రా మండల్ తాసి ల్దార్ కు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని అన్నరు. ప్రభుత్వ భూముల కబ్జా, నాలులపై ఇరిగేషన్ శాఖ ఇన్స్పెక్షన్ రిపోర్ట్ , కబ్జాలకు గుర్తైం ఇచ్చినప్పటికి కాప్రా మండల్ ఎమ్మార్వో ఎలాంటి చర్యలు తీసుకో కపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా చిమేడ్చల్ జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించి,నిర్లక్ష్యంగా చేస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు మంత్రి నికోరారు. సానుకూలంగా స్పందిం చిన మంత్రి సంబంధిత అధికారులపై కుండాలు తీసుకుంటామని, ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తీసుకుంటామన్నారు.

# ఎంజిబిఎస్ నుంచి బస్సుల నిలిపివేత

- ఉప్పల్, జెబిఎస్, ఆరాంఘర నుంచి సర్వీసులు
- ఎక్స్ వేదికగా ఎండి సజ్జన్నార్ వెల్లడి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్27(జనం సాక్షి)**
మూసీ నదికి భారీ వరద కారణంగా ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి వరద నీరు చేరింది. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా ప్రయాణికులకు సూచనలిచ్చారు. ప్రయాణికులు ఎంజీబీస్‌కు రావొద్దని పేర్కొన్నారు. ఎంబీజీఎస్ నుంచి బయలుదేరే బస్సులను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సంస్థ నడుపుతోంది. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి. వరంగల్, హనుమకొండ వైపునకు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళుతున్నాయి. సూర్యాపేట, నల్గొండ, విజయవాడ వైపునకు బస్సులు ఎల్బీనగర్ నుంచి నడుస్తున్నాయి. మహబూబ్‌నగర్, కర్నూలు, బెంగళూరు వైపునకు వెళ్లే సర్వీసులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయని అన్నారు. పొరపాటు-న ఎంజీబీఎస్‌కు ఎవరైనా ప్రయాణికులు వచ్చినా వారిని తరలించేందుకు అవసరమైనన్నీ లోకల్ బస్సులు అందుబాటులో ఉంచాం. వారిని ఆయా బోర్డింగ్ ప్రాంతాలకు లోకల్ బస్సుల్లో తరలించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్షాలు, వరద తగ్గుముఖం పట్టేవరకు ఎంజీబీఎస్‌కు ఎవరూ రావొద్దని విజ్ఞప్తి అని తెలిపారు.

చాదర్‌ఘాట్, చంచల్‌గూడ, జియాగూడ, నార్సింగి, బండ్లగూడ జాగీరు వద్ద మూసీ ఉధృతి కొనసాగుతోంది. భారీ వర్షాలతో నగరంలో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. జంట జలాశయాల నుంచి మూసీకి నీటిని వదలడంతో నది పొడవునా భయాందోళనలు నెలకొన్నాయి. వరద నీటితో ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ బ్రిడ్జీలపై వరద ఉధృతంగా ప్రవహించింది. ముసారాంబాగ్ నూతన పైవంతెన



నిర్మాణ సామగ్రి కొట్టుకుపోయింది. స్లాబు వేయడం కోసం ఏర్పాటు-చేసిన ఇనుమ దిమ్మెలు, వాటి కింద వేసిన పునాదులను వరద ప్రవాహం ఊడ్చేసింది. నదికి ఇరువైపులా పలు కాలనీలు నీట మునిగాయి. అధికారులు వందలాది మందిని సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం అందించారు. మూసానగర్, శంకర్‌నగర్ బస్తీల్లోని పలు కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేయకపోవడంతో పోలీసులు బలవంతంగా వారిని బయటకు తీసుకెళ్లారు. ఈ రెండు వంతెనలపై వాహనాల రాకపోకలు పోలీసులు నిలిపేశారు. మూసారాంబాగ్ నుంచి అంబర్‌పేట వైపు వచ్చే అన్ని వాహనాలను భారత్ పెట్రోల్ పంప్ వద్ద నుంచి గోల్నాక కొత్త వంతెన వైపు మళ్లించారు. ట్రాఫిక్ హెల్ప్ లైన్ 90102 03626కి కాల్ చేయాలని హైదరాబాద్ సిటీ- సంయుక్త పోలీసు కమిషనర్(ట్రాఫిక్) జోయల్ డెవిస్ శుక్రవారం రాత్రి తెలిపారు. రాజధానిలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు వరుణుడు తెరపినివ్వలేదు. ఎడతెగని వానతో నగరమంతా బురదమయమైంది. రహదారులపై వరద ప్రవాహం అలాగే కొనసాగింది. కూడళ్లు, లోతట్టు- ప్రాంతాల్లో నీరు నిలిచింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు చాంద్రాయణగుట్టలో 6.1సెం.మీ గరిష్ఠ వర్షపాతం నమోదైంది.

## ముంచెత్తిన మూసీ

నీటిలో మునిగాయి. చాదర్‌ఘాట్ చిన్న వంతెనపై వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలను నిలిపివేసి, పెద్ద వంతెన ద్వారానే ట్రాఫిక్ కొనసాగుతోంది. దీంతో చాదర్‌ఘాట్ పరిసరాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. ముసారాంబాగ్ వంతెనపై 10 అడుగుల ఎత్తున వరద పారుతుండగా, అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే రహదారిని మూసేశారు. నిర్మాణంలో ఉన్న కొత్త వంతెన సామగ్రి వరదలో కొట్టుకుపోయింది. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి, ఎంజీబీఎస్‌లో పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు రంగనాథ్ తెలిపారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. వరద తగ్గే వరకు ప్రజలు ఈ కేంద్రాల్లోనే ఉండాలని, మూసీ పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి




**మహేశ్వరం,సెప్టెంబర్ 27(జనం సాక్షి):** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఎన్టీఆర్ తండా సమీపంలో జరిగింది.కందుకూరు సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం...యాచారం మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సురిగి శ్రీనివాస్(39),శ్రీధర్ (26), సత్తమ్మ (49),మరికొంతమంది కలిసి తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల లోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనికి వెళ్లారు.పని ముగించుకొని తిరిగి స్వగ్రామం కుర్మిద్దకు వెళుండగా మార్గమధ్యలో రాత్రి 11 గంటల సమయంలో ఫార్మసిటి రోడ్డు పైన ఎన్టీఆర్ తండా సమీపంలో డీసీఎం (ఏపీ 04 డబ్ల్యూ 4949) నిర్లక్ష్యంగా రోడ్డుపై వాహనాన్ని నిలిపివేశారు.ఆటో నడుపుతున్న శ్రీనివాస్ కు చీకట్లో కనిపించకపోవడంతో డీసీఎం ను ఆటో(టీఎస్ 05- యూఏ8547) ఢీ కొట్టింది.ప్రమాదంలో సురిగి శ్రీనివాస్,ప్రయాణికులు పంది శ్రీధర్, పంది సత్తమ్మ అక్కడికక్కడే మృతి చెందారు.లింగమ్మ, జంగమ్మ,స్వరూప,శాంతమ్మ, హంసమ్మ, గోపాలి అరుణ, గోపాలి మంజుల,మరియమ్మ, రేణుక,సిద్ధిగారి లావణ్యకు స్వల్ప గాయాలైయ్యాయి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.గాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.మృతులంతా కుర్మిద్ద గ్రామానికి చెందిన వారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి.



**మల్కాజిగిరి,సెప్టెంబర్27(జనంసాక్షి) :**
గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ ను గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటికి నిధులు మంజూరు చేసి పనులు వెంటనే జరిగే విధంగా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ పాల్గొన్నారు.

## నాణ్యమైన జుట్టు, చర్మ సంరక్షణ సేవలు అందించాలి

**గుంటూరు, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** కస్టమర్లకు నాణ్యమైన జుట్టు, చర్మ సంరక్షణ సేవలు అందించాలని డిప్యూటీ మేయర్ షేక్ సజీల కోరారు. జుట్టు పెరుగుదల, చర్మ పునరుజ్జీవనంలో అగ్రగామిగా ఉన్న అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ గుంటూరులోని లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ షేక్ సజీల మాట్లాడుతూ ఆధునిక హెయిర్, స్కిన్ కేర్ సొల్యూషన్స్ గుంటూరుకు తీసుకురావడం శుభపరిణామం అన్నారు. జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం కారణంగా ఇరవై ఏళ్లకే వెంట్రుకలు రాలిపోవడం, చర్మ సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు. వీటికి ప్రొఫెషనల్ కేర్, సమయానుకూల చికిత్స చాలా అవసరమన్నారు. గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ అందిస్తున్న ఆధునిక చికిత్సలు ఈ సమస్యలను పరిష్కరించడంలో ముందుందన్నారు. ఈ క్లినిక్‌లో దేశంలోనే అత్యుత్తమ నిపుణులు సేవలందిస్తున్నారన్నారు. చాలా మంది కస్టమర్లు ఇక్కడ పొందిన సేవలు గురించి చెప్పారన్నారు. ఈ సందర్భంగా అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ శరణ్ వెల్ జే మాట్లాడుతూ భారతదేశంలో అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ 105వ బ్రాంచ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 19 బ్రాంచులు ఉన్నాయన్నారు. వేగవంతమైన వృద్ధి మా కస్టమర్ల విశ్వాసం, సంతృప్తిని ప్రతిబింబిస్తోందని చెప్పారు. మా సేవలు అత్యంత నైపుణ్యం కలిగిన చర్మ వ్యాధి నిపుణులు, వైద్యులచే అందించబడతాయని తెలిపారు. ఆరోగ్యకరమైన జుట్టు, కాంతివంతమైన చర్మం ఎవరికైనా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. మా క్లినిక్‌లో హెయిర్, స్కిన్ చికిత్సలకు ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా సమగ్ర ప్యాకేజీలు కలవన్నారు. ఉచిత కన్సల్టెన్సీ కలదన్నారు. దేశ, విదేశాలలో వందకు పైగా క్లినిక్లు ఉన్నాయన్నారు. ఇది కేవలం ఒక సంఖ్య కాదన్నారు. జుట్టు పెరుగుదల, చర్మ సౌందర్యం కోసం ఎదురు చూస్తున్న ఎంతో మంది ఆశలకు ప్రతీక అన్నారు. కస్టమర్ల నమ్మకమే మాకు కొండంత బలమన్నారు. ఇతర ప్రాంతాల వలే ఈ ప్రాంతంలో కూడా కస్టమర్ల ఆదరాభిమానాలు చూరగొంటామన్న నమ్మకం ఉందన్నారు. ఎందుకంటే, ఆధునిక సాంకేతికతతో కూడిన సేవలు అందిస్తున్నామన్నారు. వీటిలో పర్క్యూటేనియస్ ఎఫ్ యూ ఈ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, స్టెమ్ ఎక్స్ 27 ప్రో (పీఆర్పీ ప్రోం), లేజర్ హెయిర్ థెరపీ, రీజెన్ ప్రో 9 వంటి యూఎస్ ఎఫ్ డీ ఏ ఆమోదం పొందిన చికిత్సలు కలవన్నారు. ఈ సందర్భంగా ఫ్రాంచైజీ పార్టనర్ భార్గవి గంజి మాట్లాడుతూ అత్యుత్తమ సేవల ద్వారా కస్టమర్ల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ అందరికి అందుబాటులో ఉన్నత ప్రమాణాల వెల్‌నెస్ పరిష్కారాలు అందిస్తూ.. మరింత మెరుగైన భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు.

# మల్కాజిగిరిలో రైల్వే సమస్యల పరిష్కారమే లక్ష్యం

- రైల్వే ఆర్యుబి,ఆర్ఓబి లకు కేంద్ర నిధులు
- వచ్చే ఫిబ్రవరిలో రైల్వే మంత్రితో శంకుస్థాపనలు
- ఎంపీగా 15 నెలల పనితీరుపై వివరణ : ఈటల రాజేందర్



మల్కాజిగిరి,సెప్టెంబర్27(జనంసాక్షి) మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆనంద్ బాగ్ లోని బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ముఖ్యంగా రైల్వే సమస్యల పరిష్కారంపై కీలక ప్రకటనలు చేశారు. గెలిచి 15 నెలలు అవుతున్నా ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, కేవలం పనిపైనే దృష్టి పెట్టానని ఈటల స్పష్టం చేశారు. కేంద్రం నుండి మల్కాజిగిరిలో ప్రధానంగా ఉన్న రైల్వే క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ జామ్‌లను పరిష్కరించేందుకు నిధుల మంజూరుకు తాను కృషి చేశానని ఎంపీ తెలిపారు. గెలిచిన వెంటనే రైల్వే అధికారులతో కలిసి ఫీల్డ్ విజిట్ చేసి, జిహెచ్ఎంసి, రెవెన్యూ, పోలీస్ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించినట్లు చెప్పారు. రోడ్ అండర్ బ్రిడ్జి మరియు రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం నిధులు ఇస్తాయి.అయితే, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేని పరిస్థితి ఉన్నందున, మొత్తం నిధులను కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలని తాను కేంద్ర మంత్రిని కోరగా, ఆయన వంద శాతం నిధులు మంజూరు చేసేందుకు అంగీకరించారని ఈటల వెల్లడించారు.15 ఆర్ఓబి మరియు ఆర్ యుబి ల మంజూరు కొరకు సుదీర్ఘ సమావేశాలు, ప్రయత్నాల ఫలితంగా మల్కాజిగిరి నియోజకవర్గానికి మొత్తం 15 ఆర్ యుబి, ఆర్ఓబి లను మంజూరు చేయించినట్లు ఈటల రాజేందర్ ప్రకటించారు. ఫతేనగర్ తో సహా ఎక్కువ మంది పట్టాలు దాటే ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం కోరగా, రైల్వే శాఖ సానుకూలంగా స్పందించిందని తెలిపారు. మచ్చ బొల్లారం ఆర్ యు బి ఆరు నెలల్లో పూర్తవుతుందని, అలాగే బొల్లారంలో 1993లోనే మంజూరైన ఆర్ఓబి పనులు ముందుకు కదులుతున్నాయని చెప్పారు. లయోలా కాలేజీ నుండి వెంకటాపురం వరకు మరియు ఓల్డ్ అల్వాల్ వద్ద ఆర్ యుబి లను మంజూరు చేయించారు. మౌలాలి వద్ద 200 కోట్లతో 4 లైన్ల ఆర్ఓబి నిర్మాణం చేయబోతున్నట్టు, అలాగే అయోధ్య ఎక్స్ రోడ్ వద్ద 200 కోట్లతో 4 లైన్ల ఆర్ఓబి నిర్మాణం జరగబోతోందని ప్రకటించారు. సఫీల్ గూడ, కాకతీయ నగర్, వాజపేయి నగర్, అమ్ముగూడ ప్రాంతాల్లో ఆర్ యుబి, ఆర్ఓ బి లకు మంజూరు లభించింది. మేడ్చల్, గౌడవల్లి, గుండ్లపోచంపల్లి ప్రాంతాల్లో భూసేకరణ కోసం రైల్వే శాఖ నిధులు కేటాయించింది.వారి జీవనోపాధి పోకుండా భూసేకరణ చేయాలని కోరినట్టు తెలిపారు. కొత్త రైల్వే స్టేషన్లు, అభివృద్ధి పనులు ఆనంద్ బాగ్ లో కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం అంగీకారం లభించిందని, లయోలా కాలేజీ వద్ద ఒక రైల్వే స్టేషన్ నిర్మాణం చేస్తామని ఎంపీ ప్రకటించారు. అల్వాల్ బ్రిడ్జి కింద అదనంగా మరో 'వెంట్' ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర రైల్వే శాఖ మంత్రితో కలిసి ఈ 12 పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్టు ఈటల రాజేందర్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో వందేభారత్, రైలు లైన్ల డబ్లింగ్, స్టేషన్ల ఆధునీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు శ్రావణ్ కుమార్, రాజ్యలక్ష్మి , సునీత శేఖర్ యాదవ్, బిజెపి నాయకులు బాల్ లింగం, వికె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవర యంజాల్లో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**శామీర్ పేట్ (జనం సాక్షి) :** స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్లో శ్రీ సీతారామస్వామి దేవస్థానం చైర్మన్,మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు,పుర ప్రముఖులు హాజరై భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి,ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం ధర్మకర్తలు వలందాసు మురళి గౌడ్ ,నానిగళ్ళ హరిగోపాల్ ,గుడిసెని హరికృష్ణ ,మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పట్నం నర్సింహా రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్ ,రామాలయం మాజీ చైర్మన్ పన్నాల సుధాకర్ రెడ్డి ,మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి ,మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల నర్సింగ్ రావు గౌడ్ ,పుర ప్రముఖులు,వివిధ పార్టీల నాయకులు పేండం యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.



**నిజాంపేట్ సెప్టెంబర్ 26( జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మునిసిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో ప్రతి ఏటా మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ తో పాటు,రెవెన్యూ ఆఫీసర్ వి నాగేష్ బాబు. మేనేజర్ బి.లక్ష్మయ్య హాజరు కాగా, దుండిగల్ మున్సిపల్ మహిళ అధికారులు, సిబ్బంది తెలంగాణ బతుకమ్మ వేడుకల సంబరాలను ఎంతో కోలాహలంగా ఆడుతూ పాడారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు ప్రతీక. పూలతో సాగే ఈ పండుగ సాంప్రదాయ విలువలు, మహిళల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తుందని. ఇలాంటి సాంప్రదాయ పండుగలను ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదర్షాకోట్ దసరా ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పాశం కుమార్ యాదవ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్27(జనం సాక్షి) :**
హైదర్షకోట్ గ్రామంలో నూతన దసరా ఉత్సవ కమిటీని గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేశారు. నూతన దసరా ఉత్సవ కమిటీ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ,గ్రామ పెద్దల సమక్షంలో నూతన చైర్మన్ గా పాశం కుమార్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వైస్ చైర్మన్ గా అంతారం రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మల్కాజిగిరి మురళి, కోశాధికారిగా దండు ప్రవీణ్, కమిటీ సభ్యులుగా అర్జున్ యాదవ్, బాల్రాజ్, సందానంద్ గౌడ్, నరేష్‌లనుని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో జరుపుకునే దసరా పండుగను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందరి సలహాలు సూచనలతో ఘనంగా జరుపుకుందామని, గ్రామంలో బతుకమ్మ పండుగ అక్టోబర్ 1 బుధవారం, దసరా పండుగ అక్టోబర్ 2న గురువారం రోజు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**బొంరాస్ పేట,సెప్టెంబర్ 27 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయడం పట్ల దుద్యాల మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుటి శేఖర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య,మాజీ సర్పంచ్ ఖాజామియా,పిఎసిఎస్ డైరెక్టర్ ఖలీల్ పాషా,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్,అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

**యాచారం, సెప్టెంబర్ 27( జనం సాక్షి):** యాచారం మండల పరిధిలోని మంథన్ గౌరెల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి,మాజీ ఎంపిటీసీ కొర్ర జ్యోతి అరవింద్ నాయక్ దసరా పండుగ సందర్భంగా శనివారం నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా మంథన్ గౌరెల్లి మాజీ ఎంపిటీసీ మాట్లాడుతూ...ప్రతి ఏటా దసరా పండుగకు సిబ్బందికి దుస్తుల పంపిణీ ఆనవాయితీ అని, విధిగా ఈ సంవత్సరం కూడా దుస్తుల పంపిణీ చేశామని తెలిపారు. పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని, వారికి చిరు కానుకగా దుస్తులు అందిచడం తమ కర్తవ్యం అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామ అభివృద్ధి చెందాలని కోరారు. దసరా పండుగ పేద ప్రజలల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి యాదయ్య,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్ నాయక్, ఆర్ సీతారాం, ఎస్ లింగా,ఎస్ రమేష్ నాయక్, ఆర్ శ్రీను, జంగయ్య, పి యాదయ్య, కే నర్సింగ్, బి.కిట్టు,ఆర్.శ్రీకాంత్, ఆర్.మహేందర్, రాహుల్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నిజాంపేట్ సెప్టెంబర్ 27( జనం సాక్షి : కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 26.09.2025 రోజు సమయం రాత్రి 21:00 గంటల సమయంలో దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ రోడ్డు నుంచి ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 5 వెళ్ళు దారిలో గుర్తుతెలియని 40 నుంచి 45 సంవత్సరంలో మధ్య గల పురుషుని మృతదేహం పడి ఉన్నది ఇతని ఎత్తు సుమారు 5.5 ఫీట్ కలదు ఇతను కాకి కలర్ షర్ట్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఇతని చేతిపై పచ్చ రంగులో కె చంటి రమ టాటూ తెలుగులో కలదు. కావున ఇట్టి మృతదేహాన్ని గుర్తించిన వారు దుండిగల్ పోలీస్ స్టేషన్లో తెలియపరచగలరని పోలీస్ అధికారులు తెలియపరిచారు.

## తిరిగి సొంతగూటికి చేరిన శ్రావణ్ గౌడ్



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్ శనివారం హైదరాబాదులోని తెలంగాణ భవన్లో కొడంగల్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన సమావేశంలో తిరిగి సొంతగూటికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా కేటీఆర్ శ్రావణ్ గౌడ్ కు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత, కొత్త తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో పాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోట్ల యాదగిరి, నాయకులు మహేందర్ రెడ్డి, కోట్ల మహిపాల్,విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి శానిటేషన్ సామాగ్రిని పంపిణి చేసిన మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్



**శామీర్ పేట్ ( జనంసాక్షి) :** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి శానిటేషన్ సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణి చేశారు. అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,నాయకులు బండి జగన్నాథం, జె. నర్సింహులు వేణుగోపాల్ రావు, మండల్ యూత్ అధ్యక్షుడు ర్యాకల శ్రీకాంత్ గౌడ్, కె సుధాకర్ నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షానికి..గూడు చెదిరింది ఆదుకోవాలని వేడుకుంది



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 27 ( జనం సాక్షి):** మండల వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని టేకులగడ్డతండాకు చెందిన వడిత్య మనిబాయికి చెందిన ఇల్లు కూలిపోయింది.ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా బాధితురాలు మనిబాయి మాట్లాడుతూ నా ఇల్లు పాతది కావడంతో వర్షానికి నీరు ఇంట్లోకి చేరి కూలిపోయిందని,ప్రభుత్వపరంగా తనను సహాయం చేసి ఆదుకోవాలని కోరింది.

## చేవెళ్లలో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవాలు

చేవెళ్ల, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం శతాబ్ది వేడుకల సందర్భంగా చేవెళ్ల ఉపమండల స్వయంసేవకులు విజయదశమి ఉత్సవానికి సన్నాహాలు చేస్తున్నారు. 1925లో డా. కేశవరావ్ బలీరామ్ హెడ్గేవార్ స్థాపించిన సంఘం దేశ నిర్మాణం, సమాజ సేవలో విశిష్ట పాత్ర పోషిస్తోందని ఖండ సంఘచాలక్ బిళ్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి కుటుంబం ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కుటుంబ ప్రభోధన్ ప్రముఖ్ పట్లొల్ల సుభాన్ రెడ్డి ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. చేవెళ్లలో సెప్టెంబర్ 28, ఆదివారం ఉదయం 8 గంటలకు వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో కార్యక్రమం జరుగనుంది.

## వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**చేవెళ్ల, సెప్టెంబర్ 27 (జనంసాక్షి)** వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాలు సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చిరుమని జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...పువ్వులని పూజించే సాంస్కృతి తెలంగాణ రాష్ట్రంలోనే ఉంటుంది. తెలంగాణ సాంస్కృతికి పెట్టింది పేరు బతుకమ్మ పండగ మహిళలందరికీ సంతోషాన్ని ఇచ్చే పండుగ బతుకమ్మ సంబరాలు ఎంగిలి పూలతో ప్రారంభమైన సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలోని కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో అన్న వితరణ కార్యక్రమం





**ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**ఘట్కేసర్, సెప్టెంబర్, 27 (జనం సాక్షి):**
దేవి నవరాత్రులు పురస్కరించుకొని ఈరోజు ఘట్కేసర్ మున్సిపల్ పరిధి గోల్డెన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.... దుర్గ, లక్ష్మి, సరస్వతులు స్త్రీత్వానికి మూడు పార్శ్వాలు. ఇవి వరుసగా భూమి, సూర్యుడు, మరియు చంద్రుడు లేదా తమస్సు (జడత్వం), రజస్సు (క్రియాశీలత, ఉద్రేకము), సత్త్వము(శ్రేష్ఠం, జ్ఞానం, స్వచ్ఛత)లకు ప్రతీకలుగా ఉంటాయి. శక్తిశౌర్యాలను కాక్షించే వారు, భూమాత వంటి స్త్రీత్వ స్వరూపాలను అంటే దుర్గ లేదా కాళి వంటి వాటిని ఆరాధించాలి. ఐశ్వర్యం, భోగం లేదా ధన-కనక-వస్తు వాహనాదులను కోరుకునేవారు లక్ష్మి లేదా సూర్యుడిని ఆరాధిస్తారు. జ్ఞానం, ముక్తి లేదా నశ్వర శరీరానికి ఉండే పరిమితులను అధిగమించాలని ఆశించే వారు సరస్వతి లేదా చంద్రుడిని ఆరాధించాలి.. తొమ్మిది రోజుల నవరాత్రి ఈ ప్రాథమిక గుణాలను అనుసరించి వర్గీకరించబడింది. అందులో మొదటి మూడు రోజులూ దుర్గాదేవికి అంకితం, తరువాతి మూడు రోజులూ లక్ష్మికి అంకితం, అలాగే ఆఖరి మూడు రోజులూ సరస్వతికి అంకితం. పదవ రోజైన విజయదశమి, జీవితంలోని ఈ మూడు అంశాలపై పరిపూర్ణమైన విజయాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్, గోల్డెన్ యువజన సంఘం సభ్యులు రామాంజి, నరేష్, కరుణాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**ఘట్కేసర్ సెప్టెంబర్,27 (జనం సాక్షి) :** మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ లోని శ్రీ రామ కళ్యాణ కామేశ్వరి దేవాలయం దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి దేవి గా దర్శనమిచ్చారు. మహాలక్ష్మి అమ్మవారిని మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాలు పొందారు. ఆలయ నిర్వాహకులు వజ్రేష్ యాదవ్. సుధీర్ రెడ్డిని శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొక్క ప్రభాకర్ రెడ్డి. ప్రధాన అర్చకులు శివకుమార్ శర్మ, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్,కందుల కుమార్. కవాడి మాధవరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధు తదితరులు పాల్గొన్నారు.

# లలితా త్రిపుర సుందరి దేవిగా దుర్గామాత దర్శనం

**తాజా మాజీ సర్పంచ్ రవళి గోపి కృష్ణారెడ్డి**

**మొయినాబాద్.. సెప్టెంబర్ 27 జనం సాక్షి**
దుర్గామాత నవరాత్రి పూజలో భాగంగా ఆరవ రోజు దుర్గ మాత లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారని తాజా మాజీ సర్పంచ్ బూరుగు రవళి గోపికృష్ణారెడ్డి మండల విశ్వకర్మ గౌరవ అధ్యక్షులు వడ్ల నరసింహచార్యులు పేర్కొన్నారు.
శనివారము మండల పరిధిలోని అండాపూర్ గ్రామంలో మైసమ్మ దేవాలయం వద్ద వారు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారికి పూలు పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న అనంతరం మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు భాగంగా దుర్గామాతను గ్రామాలలో వాడ వాడ దేవాలయాల్లో నెలకొల్పిన దుర్గామాతను భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు దుర్గ మాత దసరా పండుగ ముందు తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు అందులో భాగంగా దుర్గామాత శనివారం ఆరో రోజు లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు అమ్మవారి ని తొమ్మిది



రోజులపాటు పూజించి గ్రామాలలో ఊరేగిస్తూ సమీపంలోని నీటి వాగులలో కుంటల్లో నిమజ్జనం చేయడం భక్తిశ్రద్ధలతో పూజలు జరపడం కొన్ని సంవత్సరాల నుంచి ఆనవాయితీగా వస్తుందన్నారు దీనిని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు..

## రాజేంద్రనగర్ నూతన డిసిపిగా యోగేష్ గౌతమ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్27(జనం సాక్షి)**
రాజేంద్రనగర్ నూతన డిసిపి గా యోగేష్ గౌతమ్ ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తూ నియమించింది. ప్రస్తుత డిసిపి చింతమనేని శ్రీనివాస్ ను హైదరాబాద్ సిటీ వెస్ట్ జోన్ డిసిపి గా బదిలీ అయ్యారు.




## మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మాతృత్వంపై అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్,సెప్టెంబర్27(జనం సాక్షి):** నవరాత్రి,బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద అధ్యక్షతన బుద్ధభవన్లో 'మాతృత్వం మరియు ఆరోగ్యం' పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ కార్యదర్శి మాట్లాడుతూ మాతృత్వం, మహిళల ఆరోగ్యం, అలాగే మహిళా కమిషన్ అందిస్తున్న సేవల గురించి వివరించారు. మహిళా కమిషన్ ఛైర్పర్సన్ ,నేరెళ్ళ శారద మేడమ్ గారు బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యతను, మహిళల ఆరోగ్యం పట్ల తీస్కోవాల్సిన జాగ్రత్తలు మహిళలకు తెలియజేశారు. హైడ్రా కమిషనర్, రంగనాథ్ మాతృత్వంలో ఆహారపు అలవాట్లు-, సమతుల ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు బతుకమ్మ పండగ ప్రకృతికి దగర చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద, హైడ్రా కమిషనర్ రంగనాథ్ , హైడ్రా ఎస్పీ అడ్మిన్ , కమిషన్ సెక్రటరీ గారు పద్మజ రమణ మరియు అంగన్వాడీ టీ-చర్స్,వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# బిజెఎంసిలో ఘనంగా బతుకమ్మ వేడుక

**రాజేంద్రనగర్, సెప్టెంబర్27(జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలు కమీషనర్ బి. శరత్ చంద్ర ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాలయంలో మహిళ అధికారులు ఎస్ఎచ్జి గ్రూప్ సభ్యులు సంప్రదాయ పూలతో, సాంస్కృతిక వైభవంతో, అందంగా బతుకమ్మలు పేర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డి. చంద్రశేఖర్ రెడ్డి , టిపిఓ రాకేశ్ వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, అందరు ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఆర్ పిలు ఎస్ఎచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ముల్లి పావని జంగయ్య యాదవ్





**ఘట్కేసర్, సెప్టెంబర్, 27 (జనం సాక్షి):**
బతుకమ్మ పండుగ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధి పలు వార్డులో పట్టణ మహిళలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ అంటే బతుకమ్మ, బతుకమ్మ అంటే తెలంగాణ. బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయలకు, ఆచారాలకు ప్రతీక. అందమైన ప్రకృతిని ఆరాధిస్తూ.. పుడమి తల్లి విశిష్టత ను కీర్తిస్తూ ఆనందంతో మురిసిపోయే క్షణాలకు వేదిక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వానికి.. సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిబింబంగా భావించి బతుకమ్మ పండుగ 9 రోజుల పాటు జరుగుతుంది. బతుకమ్మ సంబరాలు ప్రతి యేటా మహాలయ అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మ తో మొదలై.. సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని. బతుకమ్మ పైనుంచిన గౌరమ్మను మహిళలు తమ మంగళ సూత్రానికి పెట్టుకుంటారు. అయితే చివరి రోజు సద్దుల బతుకమ్మ అని పిలుస్తారు. ఈ రోజు దూర ప్రాంతాల్లో ని అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు, వదిన మరదళ్లు, చిన్నారులు, బంధువులు అంతా ఒకచోట చేరుతారు. మహిళలంతా కలిసి ఘనంగా బతుకమ్మ ఆడతారు. అనంతరం దగ్గర్లోని చెరువు లేదా కుంటలో బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. ఇందులో భాగంగా మక్క సత్తు ను ప్రసాదంగా అందరికీ పంచి పెడతారు. ప్రకృతి సౌందర్య మైన పూలనే గౌరీ దేవి అమ్మవారి గా కొలుస్తూ ఈ బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. మరోవైపు బతుకమ్మ పైభాగంలో ఉంచిన గౌరమ్మను మహిళలు తమ మంగళ సూత్రానికి పెట్టుకుంటారని మరోసారి తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.